## ఊటు పల్లి,రాజీవ్ నగర్ తాండా గ్రామాల లబ్ది దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ






**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,నవంబర్ 02 :-** బోధన్ మండలం ఊటుపల్లి,రాజీవ్ నగర్ తాండా గ్రామ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు.బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పీసీసీ డెలిగేట్ గంగా శంకర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు,నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ది దారులకు శనివారం వారి,వారి గ్రామాల్లోకి వెళ్లి చెక్కుల పంపిణీ చేశారు. ఊటు పల్లి గ్రామానికి చెందిన ఆర్.సురేష్ కు 54 వేలు, యు. సుశీల కు 24 వేలు, ఆరిఫ్ మొహమ్మద్ కు 12 వేల ఐదు వందల చెక్కుల పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టప్పా సాయిలు,విశ్వనాథ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవిదాస్,బల్లెపు నర్సయ్య,జమీల్, ఆసిఫ్,లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎస్ ఎన్ ఫార్మ కంపెనీ ఎదుట కార్మికుల భారీ ధర్నా



**నవంబర్2 (ప్రజా జ్యోతి)** భిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి వెళ్లి రోడ్డుపై ఉన్న ఎం ఎస్ ఎన్ ఫార్మా కంపెనీలో శనివారం మధ్యాహ్నాం డైలీ వైస్ లేబర్ లు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. కంపెనీ గేటు వద్ద బైఠాయించిన కార్మికులు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కార్మికులు మాట్లాడుతూ తమకు హెచ్ఆర్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, సమయపాలన లేకుండా ఇష్టం వచ్చినట్టుగా తమతో పని చేయిస్తున్నారని ఈఎస్ఐ, పిఎఫ్ , కొంతమందికి కట్ అవుతుంది. కొందరికి కట్ అవుతలేదునిఅన్నారు. ఎప్పుడు వచ్చిన అడిగిన సరైన సమాధానం చెప్పకపోగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని తెలిపారు. తమకు సరిగా వేతనాలు సైతం ఇవ్వడం లేదని ఆరోపించారు. యాజమాన్యం వచ్చి తమకు హామీ ఇవ్వాలని, తమకున్యాయం జరిగేంతవరకు ఇక్కడి నుంచి జరిగేది లేదని తెలిసి చెప్పారు. సుమారు మూడు గంటలు ధర్నా చేపట్టారు. రోజువారి కనీస వేతనం పెంచాలని, ఓవర్ టైం డ్యూటీ లో క్యాంటీన్ టోకెన్లను ఇప్పించి భోజన వసతి, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఎక్స్ గ్రేషియా చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నందిపేట్ మండలం జోరుపూర్ గ్రామంలో ఆరు నెలల క్రితం దుబాయ్ లో మరణించిన మచ్చర్ల బోజన్న గారికి తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన గల్ఫ్ లో మరణించిన వారికి ఎక్స్ గ్రేసియా అయిదు లక్షల రూపాయలు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగింది.నిజామాబాద్ జిల్లాలో 36 మంది గల్ఫ్ లో చనిపోయారు.అందులో 11 మందికి ఆర్మూర్ అసెంబ్లీ లో ఎక్స్ గ్రేసియా మంజూరు అయినది.అందులో భాగంగా ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు నందిపేట్ మండల్ జోర్పూర్ గ్రామానికి చెందిన మచ్చర్ల బోజన్న సతీమణి మచ్చర్ల లక్ష్మి, కి ఎక్స్ గ్రేసియా మంజూరీ పత్రం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుక్కన్న,దమ్మాయి శ్రీను,కదిర్,ప్రభుదాస్,కంతం చిన్నయ్య,మన్నె సాగర్,ఎడ్డీగారి నిఖిల్,మేర శ్రీను,సాయి కుమార్,జోర్పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొందం చెరువు బాధితులకు ..
# ఎంఐఎం అండగా ఉంటుంది

### - ఎంఐఎం జిల్లా అధ్యక్షులు ఫయాజ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ, :** నిజామాబాద్ నగరంలోని పదవ డివిజన్ లోని బొందం చెరువు శిఖం భూమిలో ఆక్రమణల తొలగింపు సందర్భంగా నిరాశ్రయులైన బాధితులకు మజ్లిస్ పార్టీ అండగా ఉంటుందని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ అన్నారు. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు శనివారం మజ్లిస్ పార్టీ కార్పొరేటర్లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిశారు. ఆగస్టు 17న జిల్లా యంత్రాంగం నిజామాబాద్ నగరంలో బొందం చెరువు శిఖం భూమిలో అక్రమంగా ఇళ్ల నిర్మించుకున్నారని 39 ఇండ్లను బల్దియా అధికారులు కూల్చివేశారు. దానితో ఇండ్లు లేకుండా అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన వారు నిరాశ్రయులయ్యారు వారికి మద్దతుగా మజ్లిస్ పార్టీ జిల్లా కలెక్టర్ కలిసి వారిని ఆదుకోవాలని కోరారు. రెండు పడకల గదులు ఇళ్లను కేటాయించాలని లేదా ప్రభుత్వ స్థలాలను కేటాయించి వారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని మజ్లిస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ తోపాటు కార్పొరేటర్లు డిమాండ్ చేశారు.



## కొల్లాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న వినయ్ రెడ్డి





**ప్రజాజ్యోతి ఆర్మూర్ ప్రతినిధి :** మహారాష్ట్రలోని కొల్హాపూర్ మహాలక్ష్మీదేవి అమ్మవారిని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి తన సతీమణి అనన్యరెడ్డితో కలిసి దర్శించుకున్నారు. మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరికీ అమ్మవారి అనుగ్రహం ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

